| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| రాగం | : | | తాళం | : | | గానం | : |
| రచన | : | డా॥ తిరుమల శ్రీనివాసాచార్య | | | | సంగీతం | : కె. రామాచారి |

# 65. నీ కన్నుల్లో

ప ॥ నీ కన్నుల్లో ఏముందో చెప్పలేను – ఆ
వన్నెల్లోని అనుబంధాలు విప్పలేను ॥ నీకన్నుల్లో ॥

చ ॥ 1 ముళ్ళేమో పువ్వులాయె శిలలేమో శిల్పాలాయె
పగలేమో వెన్నెలాయె కలలన్నీ నిజమాయె
శిశిరం వైపు చూపు విసరగా
చివురులతోడ వసంతమాడె ॥ నీకన్నుల్లో ॥

చ ॥ 2 ఆశలేమో మోసులు వేసె వలుపులు ఏమో చివురులు వేసే
భువియేమో దివియైపోయె అనురాగం సుద్దై పోయె
కిరణంలాగా నీవు చూడగా
హరిణంలా నామనసు ఆడే ॥ నీకన్నుల్లో ॥